పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృదుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్సు,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

300043 Founder : K. NAGESWARA ROW

Vol 31. THE ANDHRA PATRIKA MADRAS. WEDNSDAY 15 11-1944 No 184

అక్రమధనార్జన మహాత్ముని కలవరపరచుచున్నది

ఈదుస్థితిని తొలగింప ప్రజలుకూడ కృషిసలుపవలెను

అప్పుడే ఉపవాసానికి అవసరంతొలగిపోవచ్చును

ఒకమిత్రునితో మహాత్ముని అభిప్రాయప్రకటన

అహమదాబాదు, నవంబరు 14: "ప్రజలు తమ ధర్మములు నిర్వర్తించిన నా ఉపవాసం జరుగకపోవచ్చును. కాని ప్రజలు స్తబ్ధులై ఏమిచేయక పూరకుండిన నేను ఉపవాసాన్ని విరమించుకొనజాలను." అని గాంధిమహాత్ముడు అహమదాబాదు కార్మికసంఘ కార్యదర్శి గుల్జారీలాలు నందాగారికి ఇటీవలనే చెప్పినట్లు నేడు ప్రకటింపబడినది.

"నేను చేయతగినవని యున్నంతకాలము నేను ఉపవాసం జరుపపూనుకొనను. నేను చేయతగిన పని లేనప్పుడే భగవంతుడు నన్ను ఉపవాసదీక్షకు ప్రోత్సహించును. నేను ఉపవాస మొనర్పవలయుననుట భగవదిచ్ఛయని నా అంతరాత్మకు స్పష్టముగరోచిన నేను తప్పక ఉపవసించెదను. ప్రపంచంలో ఎవ్వరు నన్ను అర్థంచెట్టజాలరు."

గుల్జారీలాలనందగారు ఇటీవల సేవాగ్రామంలో గాంధిమహాత్ముని సందర్శించిన సందర్భంలో మహాత్ముని పై అభిప్రాయములను తెలిపి యిరువను ఇట్లు చెప్పిరి: —

రెండు మూడు విషయములు నాకు తీవ్రమగు ఆందోళన కలుగజేయుచున్నవి. కాని కాంగ్రెసువారికి వీటితో సంబంధంలేదు. నేటిదినం కొంతమంది సరకులనుదాచి ధరలు పెంచి చాటుబేరాలు చేయుచు అధికముగ ధనము సంపాదించుచున్నారు. వారు ఈ అక్రమ ధనార్జన సందర్భంలో ఎన్నో అబద్ధాలాడుచున్నారు. వారి మనస్సును మూర్ఖుట సాధ్యమగునని విశ్వసించుకొనుచున్నాను నా ఉపవాసంవల్ల ఇది సాధ్యమగునో కాదో చెప్పజాలను. భగవన్నిర్ణయము ననుసరించి ఏది ఎటు జరగవలెనో! లేపు ఏమి కాను న్నదో ఎవరికిని తెలియదు. ఈ ఉద్దేశ్య బాధ్యతను ఒక్కడే భరింపజాలడు. కాని అందరు ఈ బాధ్యతను పంచుకొనిన తృప్తికరమగు ఫలితములు కలుగవచ్చును. ఎట్టి ఆందోళన చెందక ఎవరి విధ్యుక్త ధర్మమును వారు నిర్వర్తించుచుండవలెను. అప్పుడు నా మనస్సునకు స్వస్థత చేకూరును. నేను తక్కన్న ఎక్కువ అపేక్షించుటలేదు. భగవంతుడు కూడ ఇంతకన్న ఎక్కువ అపేక్షింపడు.

సర్ సప్రూగారి అభిప్రాయము

అలహాబాదు, నవంబరు 14: న్యాయస్థానుండి తిరిగి వచ్చిన సర్ సప్రూగారిని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శించి ప్రశ్నింపగ, మహాత్ముడు ఉపవాసం జరుపవని తన అభిలాష నమ్మకము అని వారు చెప్పిరి. వర్తమాన పరిస్థితులలో ఉపవాసోద్దేశము విరమించుకొనవలయునని సప్రూగారు గాంధిమహాత్మునకు పరామర్శనము నచ్చజెప్పిరి. యీ సంభాషణ అనంతరం గాంధిగారు తెలిపిన అభిప్రాయాలను బట్టి కనపడు పై అభిప్రాయంతోటి నట్లు సప్రూగారు చెప్పిరి.

బుడాపెస్టుపై రష్యన్ దాడి

నగరం సోవియటు ఫిరంగికాల్పుదూరంలో

మాస్కో, నవంబరు 13: రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు. బుడాపెస్టుమీద విజృంభి చటానికి రష్యను లు యిపుడు కీలకస్థానములను ఆక్రమించుకొంటున్నారు. ఆ నగరం తూర్పునుండి ఆగ్నేయవరకు వలయాకారంగా నుండే యుద్ధరంగంలో పెద్దయుద్ధం జరగబోవుతున్నది. ఈ పోరాటం బాగరీ యుద్ధం నుండి కన్నిదే చర్యయనని ఉభయులకు తెలిసియే నున్నది.

సెగ్లెడ్ వాయవ్యాన జోల్నాక్ పట్టి ను వాయవ్యశేలందు సోవియట్లు విజయాలు సాధించిరి. రష్యన్ దళాలు యిపుడు ఆగ్నేయమునుండి బుడాపెస్టుకు ఫిరంగి కాల్పు దూరంలోనున్నవి.

రాయిటర్

స్వీడన్ కూడా యుద్ధంలో దిగునా?

ఆదేశపు నౌకలపై జర్మన్ దుర్నయాల ఫలితం

స్టాక్‌హోమ్, నవంబరు 13: స్వీడన్, [illegible] నౌకలను నడిపే స్వీడిష్ [illegible] సెలవారు బాల్టిక్‌లోనూ, [illegible] ఆజ్ఞాతంలోనూ తమ నౌకలకు [illegible] వారి కావలా కావాలని [illegible]

నిరాయుధులైన స్వీడిష్ నౌకలు అకారణంగా జర్మన్లచే ముంచివేయబడుటం డం, సముద్రంమీదనుంచి తిమివేయబడుతూండడం చూస్తూ, స్వీడిష్ నౌకాదళంవారు మిన్నకుండరని నౌకావర్గాలలో తలుస్తున్నారు.

స్వీడిష్ నౌకాదళం కాపలాకాస్తుందా లేదా? స్వీడిష్ నౌకలపై జరుగుతున్న జర్మన్ దుర్నయాలు అమెరికావలె స్వీడన్ కూడా యుద్ధంలో దిగవలసిన అవసరం కలిగిస్తాయా? ఇదే నేడు స్వీడిష్ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు.

సర్ తేజ్ బహదూర్ సప్రూ ఢిల్లీ ప్రయాణం

అలహాబాద్, నవంబరు 13: సర్ తేజ్ బహదూర్ సప్రూ నవంబరు 17 న ఢిల్లీకి బయలుదేరి వెళుతున్నాడు.

ఆ సమయంలోనే నాన్‌పార్టీ నాయకుల స్థాయిసంఘ సమావేశంకూడా అక్కడే జరుగుతుంది. సర్ సప్రూ ఇటీవల మహాత్మా గాంధీతో సలిపిన సంప్రదింపులను సమాలోచించి దానిమీదట ఒక ప్రధాన ప్రకటన చేయబడుతుందని తెలుస్తోంది.

కార్యసంఘసభ్యులనిర్బంధం:

రాష్ట్రప్రభుత్వాల ఉత్తర్వుల అమలు:

కేంద్ర అసెంబ్లీలో హోంమెంబర్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 13: కేంద్రశాసనసభలో అవినాశలింగం చెట్టియార్‌గారు వేసిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానాన్ని ఇస్తూ హోంమెంబరు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఇతర సభ్యులను ఆయాసాష్ట్రాల ప్రభుత్వాల ఉత్తర్వులనుబట్టి నిర్బంధించడమైనదని తెలియజేశారు. 1944 డిసెంబర్ ఆర్డినెన్స్ అమలులోకివచ్చిన అరునెలలకు జూలై 15 వ తేదీకి పూర్వం ఈ ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వాలు వర్తింపజేసినవనీ, ఈ ఉత్తర్వులు 1945, జనవరి 15 వ తేదీతోగాని అయిదుకాదనీ ఐతే ఈ ఉత్తర్వులను రద్దుచేయడానికి గాని, మరికొంతకాలం వర్తింపజేయడానికిగాని అధికారం వున్నదనికూడా హోంమెంబరు ప్రకటించారు.

ఈఉత్తర్వుల పునఃపరిశీలనకు ఇకమీద్ట మని కౌలనిర్ణయము మేదీలేదట.

అబ్దుల్ ఖ్వాయంగారి ప్రశ్నకు మరొక లిఖితసమాధానాన్ని అందజేస్తూ హోంమెంబరు మౌలానా అబుల్‌కలామ్‌ఆజాద్, ఆయన సహచరులు బంధుదర్శన సౌకర్యాన్ని వినియోగించుకోడానికి నిరాకరించినట్లు ఇటీవల ఆజన్ వ్రాసిన లేఖవల్ల స్పష్టపడుతున్నదనికూడా తెలియజేశారు. ఇప్పటివరకు ఈ సౌకర్యాన్ని ప్రభుత్వం కలుగజేయుని కారణంమీదనే వీరు నిరాకరించినట్లుకూడా తెలుస్తున్నదన్నారు.

గోవిందవల్లభపంత్‌గారితో ఆయన పిల్లలు తమ మాతృభాషలో మాట్లాడకూడదని ప్రభుత్వం ఉత్తర్వు చేసినమాట అబద్ధమట ఇప్పటివరకు గోవిందవల్లభ్ పంత్ గారుగాని, ఆయన పిల్లలుగాని ఏ విధమైన ఇంటర్వ్యూకోరడంగాని, కోరితే దాన్ని నిరాకరించడంగాని జరగలేదట.

నేతపనివారి నిరుద్యోగం

బల్లాంపూరులోనూ, మధ్యరాష్ట్రాలకు చెందిన ఇతర ప్రాంతాలలోనూ నూలులేని కారణంచేత నేతపనివారు విధిలేక నిరుద్యోగులైనారనీ, తత్కారణంగా తిండిలేక మలమల మాడిపోతున్నారనీ, ఇందుకు నూలు కమిషనర్ తగిన శ్రద్ధవహించలేక పోయినాడనీ నవాబ్ సిద్దిక్ అలీఖాన్‌గారి ప్రతిపాదన సర్వంగా లేదని అగ్రక్షుడు తోసివేశాడు.

గవర్నమెంటు సెక్యూరిటీలను కొన్న వ్యక్తి ఎవరైనా మరణించిన సందర్భంలో అవి, మితాక్షర న్యాయాన్ని అనుసరించి హిందూ సమష్టి కుటుంబానికి ఎవరు బాధ్యతవహిస్తున్నారో వారికే సంక్రమించే ప్రత్యేక సాక్ష్యవిషయమైటి, టి కృష్ణమాచారిగారి ఆక్షేపణనుగురించి ఆర్థికశాఖ్యుడు సర్ జెర్రీ రెయిజ్మన్ ప్రసంగించాడు.

కాలదోష పరిమితిని 12 సంవత్సరాల నుంచి దాదాపు 60 సంవత్సరాలవరకు పెంచడం అవసరమనికూడా వీరు సూచించారు. 12 సంవత్సరాలలో ఎవరూ డబ్బు వెల్లించవలసిందని ప్రభుత్వాన్ని కోరనంత మాత్రాన ఆ డబ్బును ఆర్థికశాఖ్యుడు వెగటింగడానికి ప్రయత్నించ కూడదని శ్రీ ప్రకాశ్‌గారు సమర్థించాడు.

శ్రీ విశాలలింగం చెట్టియార్, సయ్యద్ మురాజాసాహెబ్, మాల్వీ అబ్దుల్ ఘనీ, హుసైన్ భాయిలాల్జీ, బాబు బెయిజ్‌నాథ్ బార్జియా, లాల్చంద్ నవల్రాయి, శ్రీ ప్రకాశగారి ప్రతిపాదనలను బలపరిచారు.

గవర్నమెంట్ సెక్యూరిటీల స్థిరకరణ విషయంలో ఆర్థికశాఖ్యుడు సర్ జెర్మీ రెయిజ్మన్ ప్రవేశపెట్టిన బిల్లుగురించి శాసనసభ చర్చించ ప్రారంభించింది. ఈ చర్చ సమాప్తశాక పూర్వమే నేటికి సభ ముగిసింది.

సెలెక్టుకమిటీవారు తనబిల్లులో బహుకొద్ది సవరణలను మాత్రమే చేయగలిగారని సర్ రెయిజ్మన్ అన్నాడు. మొత్తం 5000 రూపాయల సెక్యూరిటీలు ఎవరి పేరనైనా వున్నట్లయితే, అవ్యక్తి మరణించిన ఆరునెలలోపుగా అవి సంక్రమించవలసిన కొత్త వ్యక్తి వారసత్వపు సర్టిఫికెటును పంపకపోతే ఆ సెక్యూరిటీలు ఎవరికి చెందాలో బ్యాంకే నిర్ణయిస్తుందని అన్నాడు. కాలదోష పరిమితి 12 సంవత్సరాలు వుంటే చాలునని కూడా సర్ రెయిజ్మన్ తెలియజేశాడు.

మతసఖ్యతకు మరొక ప్రతిపాదన

మహాత్మాగాంధీ ఆమోదం

పట్నా, నవంబరు 13: [illegible] తారకు అధ్యక్షుడు జమయత్ ఉల్ ఉలేమా అధ్యక్షుడు తన జనాబ్ హాజీ మహమ్మదు ఇబ్రహీమ్, ప్రొఫెసరు అబ్దుల్ బారీ ప్రభృతులు తయారుచేసిన మరొక ప్రతిపాదనను మహాత్మాగాంధీ ఆమోదించినట్లు తెలుస్తోంది.

కే గ్రంథిలో హిందువులూ ముస్లిమ్లు సమాన ప్రాతినిధ్యం ఉండాలనీ, శాస్త్రులకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలనీ ఈ ప్రతిపాదన సూచిస్తోంది.

కొన్ని కొన్ని శాసనాలను చేయడములో, ఆ శాసనాల వల్ల ఇబ్బందిపడే వర్గంవారి నుండి మూడువంతుల ఓట్లను తీసుకోవాలన్న మహమ్మదాలీ సూత్రాన్ని ఈప్రతిపాదన అంగీకరిస్తోంది.

ఈ ప్రతిపాదనను తయారుచేసినవారు త్వరలోనే పాట్నాలోనో, లక్నోలోనో ఒకసమావేశం జరుపనున్నట్లు తెలుస్తోంది.

(యు. ప్రె.)

ఫ్రెంచి మాజీ రాజవంశీకుని అరెస్టు

కుట్రలు పన్నడానికి వచ్చాడని ఆరోపణ

పారిస్, నవంబరు 13: ఫ్రెంచి సింహాసనం తనదేనని చెప్పుకుంటున్న కట్టిడి పారిస్ ఫ్రెంచివారిలో అరెస్టుచేయబడినట్లు లిబరేషన్ సాయిర్ అను పత్రికల్లో తెలస్తోంది. అరెస్టు అయే సందర్భంలో అతని బుజానికి గాయం తగిలినట్లు కూడా తెలస్తోంది.

1886 జూన్ 22 వ తేదీన ఆమ్స్ లోకి వచ్చిన న్యాయస్మృతి ప్రకారం-ఫ్రెంచిను పరిపాలించిన కుటుంబాలకు చెందిన వారు ఫ్రెంచి ప్రజాస్వామిక ప్రభుత్వ పరిపాలనలో ఉండే భూభాగంలో ప్రవేశించరాదు. ఇందుకు భిన్నంగా ప్రవర్తించేవారికి రెండు మొదలు 5 సం॥ [illegible] నిర్బంధపడుతుంది.

ఫ్రెంచి ప్రభుత్వ వారి ఒక ప్రకటనలో ఇటు వుంది. కట్టిడి పారిస్ ఇటీవల ఫ్రాన్సులో ప్రవేశించటూ, పెర్పిగ్నాన్ వద్ద గాయపడ్డట్టూ వార్తలవల్ల తెలుస్తున్నది. న్యాయశాఖా మంత్రి యీ విషయమై జాడలు తీస్తున్నాడు. అతడ్ని అరెస్టుచేయవలసిందనీ, చేసి రాజబంధువులందరిచే పైదులో పెట్టవలసిందనీ ఉత్తరువు చేసినాడు.

చాలాకాలంగా పోలీస్ నిఘాకింద ఉంటూ వున్న రాజకీయ పక్షాలతో కుట్రలు పన్నడానికే కట్టిడి పారిస్ ఫ్రాన్సులో ప్రవేశించి ఉంటాడని విమర్శకుల అభిప్రాయం.

"ఆయనముందు ఎమెరి మరిగుజ్జు"

అల్పులకుఅధికారము-అధికులకుకారాగృహం

లండనులో నెహ్రూపర్దంతిసభకు బ్రిటిష్‌ప్రముఖులసందేశం

లండను, నవంబరు 13: ఈ నెల 14 వ తేదీ నెహ్రూజన్మదినోత్సవ సందర్భమున లండనులో ఏర్పాటుచేయబడిన సభకు ప్రముఖులు పంపిన సందేశాలు ఈ దిగువ ప్రకటితములు.

ఇండియా లీగు తేజరుపార్టీ కార్యదర్శి ఫెన్నర్ బ్రాక్వే గారి క్రింద్రిపంపిన సందేశము:—

ప్రపంచ మహాపురుషుడు

"లోకములో జరిగే మార్పులు మహాపురుషులవల్ల జరగడములేదు. అఖండమయిన సాంఘిక శక్తివల్ల ఆ మార్పులు వస్తూ ఉన్నవని నా అభిప్రాయము. ఇట్టి అయినప్పటికీన్నీ మహానాయకులన్నా అవసరమే. ఒక్కొక్కప్పుడు వారే మార్పులు చేస్తారు. ప్రపంచ మహాపురుషులలో ఇద్దరు ఇండియాలో ఉన్నారు అది ఆ దేశము అదృష్టము. ఆ ఇద్దరూ గాంధీ, నెహ్రూలు అని నా మతము. నెహ్రూ రర్ జన్మదినోత్సవ సందర్భాన్ని అవకాశముగా తీసుకొని ఈ సందేశాన్ని పంపిస్తున్నాను. ఆయన ఇంకా జయిలులోనే ఉన్నాడు. బ్రిటిషు పరిపాలనాపక్షపాతము అది చాలును. ఆయన్ను బందిఖానాలో పెట్టించిన రాజనీతిజ్ఞులతో పోల్చి చూస్తే శక్తిసామర్థ్యాలలోకానీ, ప్రతిభలో కానీ వారికన్నా ఆయన ఎంతో గొప్పవాడు. ఆయన జయిలులో ఉండడము దుర్భరముగా ఉంది ఆయన ముందు అమెరికా మంత్రి మరిగుజ్జులాగా తోస్తాడు. వైపరీత్యముగానే కాదు. మేధస్సులోనూ అభిప్రాయిచక్రములలోనూ పోల్చి చూస్తే నా అంతే. ఆదికాలమునుంచీ నేటివరకూ మానవజాతిగురించి ఆయనకు ఉన్న జ్ఞానము బ్రిటిషు మంత్రివర్గములో ఎవరికీ లేదు రష్యా, ఇటలీ, జర్మని, అమెరికా దేశాల రాజ్యతంత్రాన్నీ సాంఘిక తత్వాన్నీ జవాహరులాల్ తెలుసుకొన్నంత ఎవరూ తెలుసుకోలేదు ఆయనకు ఉన్న విశాల దృష్టి [illegible]కిన్నీ లేదు. తనలక్ష్యాల కోసము సమస్తమూ త్యజిస్తాడు. అంతటి కార్యదక్షిమ ఎవరికిన్నీ లేదు. నిజంగా ఇండియా ఇందుకు గర్వపడవలెను. అటువంటివాణ్ణి జయిలులో ఉంచిన రాజనీతిజ్ఞులు ఉన్నందుకు బ్రిటిషుదేశము సిగ్గుపడవలెను. అల్పులకు అధికారము అధికులకు కారాగృహము. బహుశః ఇందువల్లనే సామ్రాజ్య పద్ధతిని నిరసిస్తున్నారు."

ప్రధానిగ వుండవలసినవాడు

ప్రొఫెసరు లాస్కి సోవియట్సు పేథావులలో ముఖ్యుడు. ఆర్థిక వేత్త. ఆయన ఈ విధముగా వ్రాస్తున్నాడు

"నెహ్రూ 55 వ జన్మదినోత్సవము అవకాశముగా తీసుకొని మీద్వారా నా ఆశీస్సులను తెలియజేస్తున్నాను. ఈనాటి రాజకీయవేత్తలలో ఆయనకన్నా మహోదారుడు మరొకడులేడు. స్వతంత్ర భారతదేశానికి ప్రధానామాత్యుడుగా ఉండవలసినవాడు. అయితే జయిలులో ఉన్నాడు. ఇండియాలో బ్రిటిషుపద్ధతి విఫలమయింది అనుకోడానికి ఇదేతార్కాణము. నా ఈ ఆశీస్సులు త్వరలోనే సిద్ధిస్తుందని ఆశిస్తున్నాను."

ప్రొఫెసర్ ఎస్వర్డ్థాన్సన్ ఈవిధముగా అన్నాడు.

"నా అత్యంతాప్తుడు జవాహరును గురించి ఏమి చెప్పడానికీ తోచకుండా ఉంది. పీ బ్రూ ప్రవక్తలు చెప్పిన వాక్యములను నా సందేశముగా జవాహరులాల్‌కు చెపుతాను. "ఓ మహాకారుణికుడా, భయపడవద్దు. ప్రశాంతముగా ఉండు. చలించకు. నిజముగా ధైర్యముగా ఉండు ఆద్యాంతమువరకూ నీవు అనుకొన్నజారిగానే పో."

ప్రాంబోర్డి ప్రభువు ఈవిధముగా సందేశము ఇచ్చినాడు.

"జవాహర్ హిందూ స్వాతంత్ర్య సమరములో మహాయోధుడు. ఆయన్ను ఏ పరతులూ లేకుండా జయిలులోనుంచి వదలివేయవలెను. ఇతర కాంగ్రెసు నాయకులను కూడా వదలివేయవలెను.

ఇండియా లీగు అభినందనాలు

వైస్‌రాయ్‌ద్వారా సందేశం

న్యూయార్కు, నవంబరు 11: అమెరికా దేశములోఉన్న ఇండియాలీగు తరపున సర్దార్ జే జే సింగ్ ఈ సందేశాన్ని వైస్‌రాయికి పంపించి జవాహర్‌కు అందజేయుమని తంతివార్త నిచ్చినాడు. ఆయన్ను జయిలులోనుంచి వెంటనే విడుదల చేయమనిన్నీ ప్రపంచ మహానాయకులలో ఆయన పనిచేయవలెనని వ్రాసినాడు.

మైసూరు అసెంబ్లీలో కాంగ్రెసువారివాకౌట్

పుల్లారెడ్డి నియామకానికి అభ్యంతరం

మైసూరు, నవంబరు 13: ఇ[illegible] మైసూరు ప్రజాప్రాతినిధ్య శాసనసభలో కాంగ్రెస్ పక్షానికి చెందిన సభ్యులు దాదాపు నూరుమందికిపైగా వెలుపలికి వెళ్లిపోయారు.

శ్రీ పుల్లారెడ్డిని మంత్రిగా నియమించిన దానిమీద అసంతృప్తిని వెలిబుచ్చుతూ తేబడిన వాయిదా తీర్తానాలనూ, మైసూరు స్టేటుకాంగ్రెస్ అధ్యక్షుడిపై ఇటీవల అమలు చేయబడిన నిషేధపు ఉత్తర్వుకు అసమ్మతిని వెలిబుచ్చుతూ తేబడిన తీర్మానాన్నీ అధ్యక్షుడైన శ్రీ న్యాయపతి మాధవరావుగారు నిరాకరించారు. అందుకు అసమ్మతిని తెలుపుతూ వారు వెలుపలికి వెళ్లిపోయారు.

భారతయువజన ఆదర్శమూర్తి పండిత జవహర్‌లాల్ నెహ్రూ

I

ఇది భారతజాతీయ పర్వదినాలలో పర్వదినం! నెహ్రూ పండితుని జన్మదినం!! ఈ నవంబరు 14-వ తేదీతో జవహర్లాల్‌కు యాభైఏడు సంవత్సరాలు నిండి యాభై ఆరవ సంవత్సరం ప్రారంభమైంది.

భారతదేశ నాయకులలో—మహాత్ముడు తప్ప మిగతా నాయకులందరూ ఒకవైపూ; జవహర్లాల్ నెహ్రూ ఒక్కడూ ఒకవైపూ.

పండిట్ నెహ్రూ అసమాన త్యాగధనుడు; అఖండ ప్రతిభాశాలి; అచంచల దీక్షాబలసంపన్నుడు. అందువల్లనే, నేటి జాతీయనాయకశ్రేణిలో ఆయనది మహోన్నత స్థానం.

ఆ గర్భశ్రీమంత కుటుంబంలో జన్మించి, అపార భోగభాగ్యాలను తృణప్రాయంగా కాలదన్నాడు; దాస్యభారంతో కుంగి కృశించిపోతున్న భారతజాతి భాగ్యోదయమే తన భాగ్యోదయంగా భావించాడు.

***

స్వతంత్ర రాజ్యాలలో రాజకీయ వేత్తల జీవితంవేరు; భారతవలెనాటి దాస్య దేశంలో రాజకీయవేత్తల జీవితంవేరు.

స్వతంత్రరాజ్యాల రాజకీయ వేత్తల దృష్టి అంతా ఎన్నికలపైనా, విజయాలపైనా, అధికారంపైనా వుంటుంది.

భారతదేశ రాజకీయాలంటే కష్టభూయిష్ఠమైన జీవితాన్ని కాగలించుకోవలసి వుంటుంది. కల్లి పండ్రులకు, భార్యా బిడ్డలకు, ఇతర బంధుకోటికి దూరమై అంతులేని కారాగార జీవితానికి అలవాటుపడవలసి వుంటుంది!

ఆ దేశాలలో స్వాతంత్ర్య ప్రసక్తి క్లాసునీయమైన విషయం ఇక్కడి స్వాతంత్ర్య ప్రసక్తి నాశనమైనదేరం!!

స్వతంత్రరాజ్యాల రాజకీయ జీవితానికి దాస్య భారతదేశ రాజకీయాలకూ ఈ విధంగా శతసహస్రాంతాల వ్యత్యాసం వున్నది.

జవహర్లాల్ నెహ్రూ జీవితమే ఇందుకు ప్రత్యక్షనిదర్శనం.

***

తన యాభైఏడు సంవత్సరాల జీవితంలోనూ జవహర్లాల్ నెహ్రూ ఇప్పటివరకు ముప్పై నాలుగు సంవత్సరాలు కారాగారంలోనే గడిపివేశాడు ఇప్పటికీ కారాగారంలోనే గడుపుతున్నాడు.

2 వ పేజీ చూడుడు

మొదటి మెట్టుకోట పతనం

నూతనవిజృంభణకు ఆంట్వర్పు మెట్టుల ఆక్రమణ అవసరం

ప్యారిస్, నవంబరు 13: జనరలు పేటన్ సేనలు యీ వారం మధ్యాహ్నం మూడు మెట్టుకోటలను ఆక్రమించుకొనెను. ఒక కోటను జర్మనులు ఖాళీచేసియుండిరి. ఎట్టి ప్రతిఘటన లేకయే ఆ కోట వశమైనది. మెట్టు నగరానికి 5 మైళ్ల దక్షిణంలో వెళ్ళే ఆను స్థలములో యీ కోటయున్నది.

అమెరికన్ అగ్రగాములు దళాలు హఠాత్తుగా ఉత్తరానికి తిరిగి మెట్టుపు ఆగ్నేయములో 8 మైళ్ల దూరమున గల స్థలమును చేరనలయు, అక్కడ ఉగ్రముగ పోరాటం సాగుచున్నదనియు జర్మన్ ఓఫీస్ వార్తా సంఘపు విలేఖరి గ్రంథర్ వెబ్బర్ సోమవారం నాడు తెలిపెను.

ఒక అమెరికన్ సాయుధ డివిజను న్యూడ్‌నదిని దాటినదని సోమవారం ప్రకటన వెలువడుతున్నది వెనువెంటనే ఆవల మిత్ర స్థావరానికి ఆదనపు సేనలు చేరినవి.

మెట్టు యీశాన్యంలో కొనవల అనగట్టులను జర్మనులు పగులగొట్టు చున్నారు

మూడు కోటలు మిత్రవశం

లండన్, నవంబరు 14: మెట్టుకు దక్షిణాన మూడు జర్మన్ కోటలు ప్రతిఘటన లేకయే ఈదినం మిత్రసేనల వశమైనవని. ఒకటి మాత్రం రక్షిత కోటల సమూహం. మరి రెండు ఏకాకి కోటలు. మెట్టు ప్రాంతంనుండి శత్రుసేనల ఉపసంహరణ పూర్తి జరిగినట్లు వార్తలు వస్తున్నవి కాని, అవలు నగరంనుండి మాత్రం ఉపసంహరణలేదు. ఎట్టి ప్రతిఘటన లేకయే జర్మనులేల యీ కోటలు వదలుకున్నారో అర్థంగాకయున్నది. ఈ కోటలు మిత్రవశమైన మూలాన మెట్టునగరం చుట్టూ గల బలమైన కోటలశ్రేణి పూర్తిగా ధ్వంసమైనదని అర్థం చేసుకోరాదు. అయితే యిక్కడ కండీ ఏర్పడ్డదనిమాత్రం చెప్పక తప్పదు. (రాయిటర్)

మెట్టులో కడపటిదాకా జర్మనులు పోరాడి తీర్తారు

లండన్, నవంబరు 13: రాయిటరు సైనిక వ్యాఖ్యాత యిలా వ్రాస్తున్నాడు.

మిత్రబలాలు మే కొద్దిగుండ్లు కొట్టినగూ పట్టడాకి ప్రారంభిమైనవని జర్మనులు ప్రతిమారు ప్రకటిస్తున్నారు. జనరల్ ఈసెన్ హోవర్‌గారు పెద్ద విజృంభిత తలపెట్టే ముందు బలమైన రెండు ముఖ్య శత్రుస్థావరాలు ఆంట్వర్పు, మెట్టు శిథిలాలను హస్తగత మొనర్చుకోవలసి అవసరం. ఆంట్వర్పు ఒక వారంరోజులలోగా వశం కావచ్చునని ప్రకటింపబడెను. ప్రపంచం లోకెల్లా బలీయమైన దుర్గమని ఖ్యాతిగల మెట్టును ఆక్రమించు కొనడమో లేదా నిరుపయోగ మొనర్చడమో యిపుడు అత్యవసరమైన పని అయియున్నది. సాధారణ రోజుల్లోనే మెట్టు శిబిరంలో 25 వేల సైనికులు ఉండేవారు. ఇపుడు దాని రక్షణలు ఉత్తరాన తిరోకాలీ నదికు విస్తరింపబడినాయి. యిన్నిటి జర్మను సేనలు ప్రధానసేనలతో సంబంధం తెగిపోయినప్పటికీ అక్కడే ఉండి పోరాడుటకు బహుశా నిశ్చయించుకొని యున్నట్లు తోచుచున్నది. గనుక మెట్టు శిథిలాలు ఆంట్వర్పులోని శత్రుబలాలను పట్టి నట్టి పనిచేయ గల్గుకాలం కట్టబడ్డవి. అయితే జర్మనులు యిచ్చిన తీయుటకు ఈ రెండు నగరాలు సాధించుట అవసరము.

అమ్మకము

శ్రీ కోలంక రాజా వారి తా॥ పిఠాపురం డివిజను చెందుత్తి కొడవలి గ్రామములలోని సుమారు 250 యకరముల పల్లం స్వంత శేరీభూములు విక్రయించబడును. వలయువారు ది 15-11-44 లోగా మేండర్లు యీ దిగువ అడ్రెసుకు పంపవలెను. మేనేజరు కోలంక యెస్టేటు, కోలంక. పిఠాపురం పోస్టు.

టెండరు

గుడివాడ మునిసిపాలిటీ

దిగువ పనులకు, నిర్ణీత ఫారములలో, ఆయా అయిటములకు తెలిపిన డిపాజిటు మొత్తముతోపాటు, సీలువేసిన టెండర్లు 24-11-44 సా॥ 4-30 గం॥ల వరకు గుడివాడ మున్సిపల్ కమీషనరుగారిచే తీసికొనబడును. ఒక్కొక పనికి డిపార్టుమెంటు ద్వారా సిమెంటు సదరు పనిస్థలమున సప్లయి చేయబడును.

కంట్రాక్టు పత్రములు సెట్టు 1 కి రు 3/- ల ఖరీదుకు మున్సిపల్ కమీషనరుగారి వద్ద దొరకును. ఈసొమ్ము యేపరిస్థితులయందును వాపసు చేయబడదు.

1. బంటుమల్లి రోడ్, సిమెంటు కాంక్రీటు మై॥ 8-7-428 నుండి మై॥ 9-0-880 వరకు ఎస్టిమేటు మొత్తము రు 6,100/-లు.	టెండరు డిపాజిటు రు. 305/-
2. మచిలీపట్నం - తిరుపూరురోడు సిమెంటు కాంక్రీటు మై॥ 21/6 నుండి మైలు 22/2 వరకు ఎస్టిమేటు మొ॥ రు. 31,000/-లు.	టెండరు డిపాజిటు రు. 1550/-లు.

గుడివాడ మునిసిపాలిటీ 9-11-44 — ఎం సీతారామస్వామి, కమీషనరు.

FREE
CALENDAR 1945

With illustrated catalogue of Imperial New Gold and its ornaments is given away absolutely FREE. A sample set comprising of 4 pairs Bangles, 1 pair Ear ring, 1 locket and 2 finger ring is also offered to interested persons who apply before the concession is withdrawn.

IMPERIAL COMMERCIAL CO., Jullundur City.

10 (2-56)

డా॥ అచంట లక్ష్మీపతి

బి. ఎ., ఎం. బి. బి. యస్. (విశ్వగత్న) గారిచే ప్రచురింపబడిన తెలుగుగ్రంథములు.

ఆయుర్వేదశిక్ష ఎనిమిది సంపుటములలో ఇప్పుడు వెలువడి సిద్ధముగా నున్నవి:—(1) భారతీయ విజ్ఞానము రు 2-8-0, (2) దర్శనములు రు 6-4-0, (3) రోగవిజ్ఞానము రు 6-4-0, (4) ఓషధ విజ్ఞానము రు 3-7-0.

ఇతరగ్రంథములు:-(1) నెల్లూరు అధ్యక్షోపన్యాసములు, (2) నంద్యాల అధ్యక్షోపన్యాసము, ఒక్కొంటికి రు 0-2-0, (3) ప్రాచీన భారతదేశమందు బాలికల విద్యావిధానము, (4) క్షయరోగ నిదానచికిత్స, (5) నూరు ఔషధయోగములు, (6) వైద్యశతశ్లోకి, ఒక్కొంటికి రు 0-4-0, (7) వైద్యసారము, (8) ఆంధ్రవైద్యచింతామణి ఒక్కంటికి రు 1-0-0.

ఆయుర్వేదశిక్ష ఇంగ్లీషులోను, తెలుగులోను అచ్చగుచున్నది.

వలయువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు:-

ఆరోగ్యమందిరము,
నర్సరావుపేటదనము, గవర్నరుపేట - బెజవాడ.

పల్లె పట్టణాలను కలుపు సాధనము



హింద్ సైకిళ్లన్నిటికి డబుల్ రోడ్ స్టర్ టైర్లు, ట్యూబులు అపూర్వమైన శ్రేష్ఠమైన వేరు వేరు భాగములచే తయారు చేయబడినవి.

హింద్ సైకిల్స్

250, కర్లి, బొంబాయి

మేనేజింగ్ ఏజంట్లు:
బి ఎల్ బ్రదర్స్, లి॥

HIND CYCLES LIMITED BOMBAY

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ యేజంట్లు: దిలక్సు ట్రేడింగ్ కంపెనీ. 11. బ్రాడ్వే. మద్రాసు. 44. అల్లిరుల్‌పేట. తిరుచునాపల్లి. (హెడ్డాఫీసు.)

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక అమావాస్య
1944 సం॥ నవంబరు 15 బుధవారం
బు॥ అమా తె 4-15 స్వాతి ఉ 8 45 వర్జ్యం ప 2 46 మొ 4-29 వ.

మార్గశిర
శు॥ ప్రథమ నవంబరు 16 గురువారం
గు॥ సు పా తె 5 12 విశా ప 10-33 వర్జ్యం ప 2 46 మొ 4-27

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక అమావాస్య
బుధవారము

నాగార్జునకొండ

నాగార్జునకొండలోని శిల్పములను మరొకచోటకి పంపు ప్రయత్నములను గురించి వచ్చిన తంతీవార్త పెద్దపిడుగువలె యావరాంధ్రులను క్షణమాత్రము నిశ్చేష్టితులను చేసి, రోషపూరితులనుగా చేయకమానదు ప్రభుత్వ పురాతన వస్తుశాఖవారు మరొక ప్రాంతమునకు ఈ శిల్పములను గొనిపోవనిర్ణయించిరని తెలియగనే రాష్ట్రమున బ్రహ్మాండమైన అలజడి చెలరేగినది. పత్రికలు నిరసించినవి. ప్రతిపట్టణములోను, పల్లెలోను సభలు జరిపి ప్రభుత్వము వారు తమ సంకల్పమును విరమించుకోవలసిన దని ప్రకటించిరి. ఆంధ్ర దీక్షాదిన ఉత్సవములలో, రాష్ట్రసమస్య అంత ప్రాముఖ్యముగా నాగార్జునకొండ శిల్పవస్తువులను మరొకచోటికి కదల్చకూడదనునవి కూడ ప్రాముఖ్యము వహించెను. ఇతరులకు బోధపడకపోవచ్చును గాని, నాగార్జునకొండవంటి ప్రాచీనశిల్పసంపద, రాష్ట్రిని మ్మాణపిపాసరెండు పరస్పరాధారమైనవి. ఈ ప్రాచీన శిల్పసంపదే రాష్ట్రవాంఛకు ఉపదేశికము. భావనోద్దీపకము, ప్రాచీనశిల్పసంపదే కాకపోయినట్లయినచో, భారత నవ్యభావోదయము, జాతీయోద్యమము మరికొన్ని శతాబ్దములు కాకపోయిన, దశాబ్దములవరకు పునర్జీవము పొందెడివి కావు. భారత సంస్కృతికి, వేదములు, ఉపనిషత్తులు, తదితర ప్రాచీన గ్రంథములు, ఎట్టివో ఆంధ్రుల సంస్కృతికి నాగార్జునకొండ, అమరావతి శిల్పసంపద అట్టివి. అందువల్లనే ఇపు డిపుడు తమ పూర్వచరిత్రను, శోభను, ప్రతిభాసంపత్తిని తెలిసికొనుచున్న ఆంధ్రులు నాగార్జునకొండ శిల్పసంపత్తిని ప్రాణప్రదముగా ఎంచి వాటిని, తమరాష్ట్రమునుండి మరొక ప్రదేశమునకు తరలించకూడదని పట్టుపట్టుచున్నారు.

ఆంధ్రు లింతగ ఆందోళన జరుపుచున్నప్పటికీ కూడ ప్రభుత్వమువారు తమ సంకల్పమును విరమించక, వాటి నక్కడనుండి తరలించుకొనిపోవ నిశ్చయించినట్లు శ్రీ మాడల వీరభద్రరావుగారు తెలుపుచున్నారు. అక్కడి రికార్డులను, కొన్ని శిల్పవస్తువులను బంగీ కట్టి రైలులో వేయటానికిసిద్ధపడినట్లును ఇంతలో మాచర్ల వాసులు ఆందోళనను పురస్కరించుకొని, జిల్లా కలెక్టరు అనుజ్ఞ ఇచ్చేవరకు కదల్చకూడదని స్థానికాధికారులు నిర్ణయించినట్లును వారు తెలుపుచున్నారు. మద్రాసులో రాబోవు డిసెంబరు మాసమున జరుగు చారిత్రక మహాసభ సమయములో ప్రదర్శనము కొరకు ఈ శిల్పవస్తువును పంపవలసినదిగా, చంద్రగిరి ఆర్కెలాజికల్ సూపరింటెండెంటుగారు వ్రాసినట్లు, స్థానిక ఓవర్సీయరుగారు తెలిపిరట. ఇది ఎంత హాస్యాస్పదముగా నున్నదో వేరే చెప్పనవసరము లేదు. శ్రీ సోమశేఖరశర్మగారు వ్రాసినట్లు ఇది వట్టి మిషకూడా కావచ్చు. ప్రదర్శనములకు, శాసనములను, చిత్రములను తీసికొని వెళ్లుదురు గాని, రాయిరప్పలను తీసికొని వెడుదురా? చారిత్రక మహాసభకు వచ్చేవారికి వీటిని చూడ అవసరము ఉన్న, ఈ మహాసభను నాగార్జునకొండలోనే జరుపవచ్చును కదా? సభా నిర్మాతలు ప్రతినిధులకు కావలసిన సదుపాయము లక్కడ చేయుటకు సామర్థ్యము లేనివారా? అవసరమైతే, ఆంధ్రచారిత్రక సంఘము ఈ కార్యభారం వహించ గలదని మా నమ్మకము.

అసలు ఇలాంటి సభలు ఏర్పాటు చేసికొనుటకు గాని సాధారణముగా యాత్రికులైనవారు, పరిశోధక కృషికొరకు పండితులు గాని, పరిశోధకులు గాని వెళ్లి నాలుగురోజులు కాదు ఒకపూట కూడా ఉండుటకు నాగార్జునకొండవద్ద సదుపాయము లేదు. బయటికి తీసికొనిపోగా మిగిలియున్న అమరావతిలోని శిల్పఖండములు చెట్లక్రిందను, కుప్పలమీదను, రక్షణయనునది లేక ఏ విధముగా పడియున్నది చూచినవారు విచారింపక మానరు. కాబట్టి ఆంధ్రదేశములో ఆ యా ప్రాంతములలో యున్న పురాతన కోటలను, శిల్పస్థావరములను, ఇంకనూ శిథిలము కానివ్వక, వాటిని ఆకర్షణీయముగా అమర్చుట అత్యవసరము. అక్కడ ఆహార సదుపాయములు మొదలగునవి ఏర్పాటు చేసి స్వరాష్ట్ర, పరరాష్ట్ర వాసులు తరుచు యాత్రికులుగా వచ్చునట్లు ప్రోత్సాహమొనర్చవలెను.

నాగార్జునకొండ పురాతన స్తూపములను, శిల్పములను వేరొకచోటికు మార్చు విషయమున ఇంకను ఏనిర్ణయమునకు రాలేదని, అలా నిర్ణయించేటపుడు ఆంధ్రమహాసభ అభిప్రాయమును తప్పక తమ దృష్టిలో నుంచుకొనెదమని, కేంద్రప్రభుత్వ ఆర్కియాలాజికల్ శాఖ డైరెక్టరు గుంటూరు ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ పి. ఆదినారాయణ గుప్తగారికి వ్రాసినట్లు ఈ నెల మొదటివారంలో ప్రకటింపబడినది. అయితే ఆంధ్రమహాసభ అభిప్రాయమును గమనించి చర్చించినమీదటనే ఈ శిల్పవస్తువులను తరలించుకొనిపోవ నిర్ణయించి రన్నమాటా? ఇపుడు మద్రాసు చారిత్రకసభ ప్రదర్శనమున కని చెబుతున్నారు. కాని మద్రాసు మ్యూజియములో కొన్ని నాగార్జున స్తూపములను, శిల్పములను శాశ్వతముగా అట్టిపెట్టు తలంపు ఎన్ని రోజులుగానో ఉన్నట్లు తెలియుచున్నది. 'పూర్ణఘటం' మద్రాసు ఆర్కెలాజికల్ ఆఫీసరు ఎప్పుడో తెప్పించినట్లు తెలియుచున్నది. ప్రభుత్వమువారు ఆంధ్రదేశములో ప్రత్యేక మ్యూజియమును ఏర్పాటుచేయుదురని, నాగార్జునకొండ శిల్పములను వేరొకచోటికి పంపు విషయమున ప్రభుత్వము వారు తమ నిర్ణయమును మార్చుకొనిరని, ప్రొఫెసర్ రంగాగారు ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాగారికి వ్రాసినట్లు కూడ వార్త ప్రకటింపబడినది. అంతే కాక రంగాగారు కేంద్రశాసనసభలో దానినిగురించి తెలిసికొనుచున్నారని కూడ చెప్పిరి. ఇంతవరకు వారా ప్రశ్న లడిగినట్లు లేదు. ప్రజల ఆందోళనను, వారి అభిప్రాయమును లక్ష్యపెట్టు ఇచ్ఛ ప్రభుత్వమున కున్నట్లు లేదు. లక్ష్యపెట్టునట్లు చేయుట, ఆంధ్రమహాసభ పైననే గాక, అన్ని ఆంధ్రసంస్థలపైననూ ఉన్నది. శ్రీ సోమశేఖరశర్మగారు చెప్పినట్లు "ఏ విధమైన సామాగ్రిలేని, నాటి ప్రాచీనాంధ్ర జీవన చారిత్రం, సంస్కృతి చారిత్రం పునర్నిర్మించుకోడానికి అవకాశమిచ్చే మహానిక్షేపం ఈ నాగార్జునకొండ శిల్పసంపద. ఈ శిల్పాలలో ఆ నాటి, ఆంధ్రభోగి, రోగి, ధనికుడు, దరిద్రుడు, ప్రభువు, పరిచారకుడు, కృషికుడు, వణికుడు, బ్రాహ్మణుడు, తపస్వి, ఎడ్లు, దున్నలు, నాగళ్లు, సమస్తమూ చిత్రితమైనది. ప్రాచీనాంధ్ర జీవన సర్వస్వం కాదూ ఈ శిల్పం?".

భారత పారిశ్రామికాభివృద్ధి: ప్రజాప్రభుత్వ ఆవశ్యకత

స్టేట్ కౌన్సిలులో పి. ఎన్. సప్రూ ప్రకటన

పండిట్ కుంజ్రూగారి తీర్మానం వీగిపోయింది

న్యూఢిల్లీ, నవంబరు 13; భారతదేశ ప్రస్తుత పారిశ్రామిక పరిస్థితిని పరిశీలించడానికి, పారిశ్రామికాభివృద్ధికి సలహా ఇవ్వడానికి అనధికారసభ్యుని అధ్యక్షతక్రింద ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించ వలసిందనీ, ఈ సంఘంలో అధికార సభ్యులకంటె అనధికారసభ్యులసంఖ్య ఎక్కువగా వుండాలనీ పండిట్ హృదయనాథ్ కుంజ్రూగారు స్టేట్‌కౌన్సిలు సభలో ప్రవేశపెట్టిన తీర్మానం 12 వోట్లు అనుకూలంగాను, 24 వోట్లు ప్రతికూలంగానూ వచ్చి వీగిపోయింది. ఈ తీర్మానాన్ని పండిట్ కుంజ్రూగారు ఇదివరకు స్టేట్‌కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించారు.

కీలక పరిశ్రమలు

బ్రిటిషు ఇండియాలోని కీలక పరిశ్రమలన్నిటినీ జాతీయంచేయాలని హుస్సేన్ ఇమామ్ ఒక ప్రతిపాదన చేశాడు.

ప్రస్తుత పారిశ్రామిక పరిస్థితిని పరిశీలించి పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని సర్. ఏ. పి. పాత్రోగారు ప్రసంగించారు. జీవన ప్రమాణ అభివృద్ధి చేకూర్చడానికి కార్మికుడు చేసే పనికి ఇచ్చే వేతనానికి సక్రమమైన సంబంధ వుండాలనికూడా సూచించారు.

ఎం. ఎన్. దళాల్ గారు ఇలా తెలియజేశారు: యుద్ధసమయంలో భారతదేశపరిశ్రమలు అమెరికా, బ్రిటను, ఆస్ట్రేలియా, తదితర సామ్రాజ్యదేశాలలో మాదిరిగా అభివృద్ధి చెందడంలేదు. నౌకానిర్మాణం, విమాననిర్మాణం మొదలైన భారీ పరిశ్రమలను భారత పారిశ్రామికవేత్తలు స్థాపించడానికి ఇండియాప్రభుత్వం ఇష్టపడడంలేదు. ప్రభుత్వ విధానంవల్లనే భారతపారిశ్రామికాభివృద్ధి దెబ్బతిన్నది. ప్రజోపయోగ సామగ్రిని దిగుమతి చేయడంలో ప్రభుత్వం భారతీయ ఉత్పత్తిదార్లతో ఏవిధంగానూ సంప్రతించి వారి అవసరాలను గమనించడంలేదు.

ఎరువు పరిశ్రమ విషయమై పరిశీలించడానికి ప్రభుత్వం అందరూ తెల్లవారే గల ఒక సంఘాన్ని నియమించింది. నిపుణులని పేరుపెట్టి ప్రభుత్వం ఇప్పటికీ శ్వేతముఖులను దిగుమతి చేస్తునే వున్నది. విదేశీయుల పెట్టుబడి కూడదని నేననను. ఆ మూలధనాన్ని కంట్రోల్ చేయడానికి జాతికి హక్కు వుండాలనే నా వాదన. స్థానికపరిశ్రమలతో పోటీచేసే పద్ధతిపై విదేశీయులకు సౌకర్యాలు కలిగించవద్దని నా కుమార్తె పరిశ్రమల విషయంలో యుద్ధానంతరమైనా భారతీయులకు విదేశీయులపోటీ వుండకూడదు. భారతదేశం దాని నైసర్గిక పరిస్థితులవల్ల పారిశ్రామికంగా జపాను అంతటి ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకోగలదు. భారీయంత్రాల దిగుమతికి ప్రభుత్వం అంగీకరించాలి."

ప్రజాప్రభుత్వం

ప్రజలపట్ల బాధ్యతకలిగి ప్రవర్తించే ప్రభుత్వం మాత్రమే ఈదేశంలో పారిశ్రామికాభివృద్ధి సమకూర్చగలదని పి. ఎన్. సప్రూగారు ప్రసంగించారు వీరు ఇంకా ఇలా కూడా అన్నారు. "భారతదేశ రాజ్యాంగ భవిష్యత్తు ఏవిధంగా వుంటుందో చెప్పలేని ఈపరిస్థితిలో దేశపరిశ్రమల కంట్రోలును ప్రస్తుతి ప్రభుత్వ పరంచేయడం ఏ మాత్రం సమంజసమైన విషయం కాదు. పరిశ్రమల ప్లానింగ్ విషయమై ఆలోచించడానికి పూర్వం ప్రస్తుత ఉత్పత్తి నిరాలేమితో ప్రజల అవసరాలు ఏవిధంగా వున్నాయో గ్రహించడం అవసరం. ఒక చిన్న కమిటీని నియమించినా నియమించవచ్చు."

కె. వి. కలీకార్‌గారు ఇలా అన్నారు. "పారిశ్రామిక అభివృద్ధిశాఖ సభ్యుడు సర్ అర్దేషర్ దళాల్‌గారు ఆత్మేచ్ఛగా పనిచేయడానికి వీలుంటే, వైట్‌హాల్ ప్రమేయమేమి వుండదనే నమ్మకం వుంటే ప్రధానపరిశ్రమల స్థాపనకు దోహదంచేయగలరనే నమ్ముతున్నాను. వ్యవసాయపనిముటను, మరణాగళ్లను తయారు చేయడానికి ప్రభుత్వం ఎట్టిచర్యలు తీసుకుందని ప్రశ్నిస్తున్నాను."

పునర్నిర్మాణసమస్య

యుద్ధానంతర పునర్నిర్మాణ విషయంలో ఇప్పటివరకు చెలరేగిన రెండుప్లానులు సమగ్రంగా వున్నవనీ, ప్రాథమిక ఆర్థిక సూత్రాలను అనుసరించి నిర్వచిస్తున్నవనీ సర్ కె. రామస్వామిమొదలియారు అన్నారు. పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం వుండాలనే అంశాన్ని వివిధ పారిశ్రామిక వేత్తలతో సంప్రతిస్తేనేగాని నిర్ణయించడానికి వీల్లేదన్నారు.

పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యమే వుండాలని వాదిస్తూ హుస్సేన్ ఇమామ్‌గారు వైలుమాగ్లాలు, టెలీగ్రాఫులు 66 కోట్ల రూపాయల ఆదాయాన్ని 1943 లో ఇచ్చినవనీ, ప్రైవేటు వ్యాపార సంస్థలపై అదనపు లాభాల పన్నుకింద 50 కోట్ల రూపాయలే వచ్చినవనీ అన్నారు. జాతి ఆర్థికసంపద సక్రమంగా ప్రజలకు చెందడంలేదనికూడా తెలియజేశారు.

ప్రజాప్రభుత్వం పరిశ్రమలపై యాజమాన్యం వహించడానికి తనకేమి అక్షేపణ లేదని రాజాబహదూర్ గోవిందలాల్‌గారు అన్నారు.

సర్ దళాల్ ప్రకటన

ప్లానింగ్ డెవలెప్‌మెంట్ శాఖా సభ్యుడు సర్ అర్దేషర్ దళాల్‌గారు ఇలా ప్రత్యుత్తరమిచ్చారు. "సాధ్యమైనంత వరకు భారత పరిశ్రమలను పెంపొందజేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం. యుద్ధకాలమున పరిశ్రమల లోటుపాట్లేమిటో మనం గ్రహించగలిగాము. ఇనప్పటికి దేశ పరిశ్రమలు చాలా అభివృద్ధిచెందినవనే చెప్పవచ్చు. ఆస్ట్రేలియా, కెనడాలలో మాదిరిగా అభివృద్ధి కాలేదని అంగీకరించవలసిందే. పారిశ్రామికనిర్వహణంలో ప్రభుత్వ బాధ్యత ఏ విధంగా వుండాలనే విషయాన్ని గురించి ప్రభుత్వం చాలా తీవ్రంగానే ఆలోచిస్తున్నది. ఇంకా ఏ నిర్ణయానికీ ప్రభుత్వంరాలేదు. ప్రజోపయోగ సామగ్రిని దిగుమతిచేసే పూర్వం ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో సంప్రతిస్తూనే వున్నది. ఎరువు పరిశ్రమను ఇండియన్ కమ్యూనియల్ కాన్సూలేటివ్‌వారికి ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు కొత్తకమిటీని నియమించాలని ప్రతిపాదించారు. ఈ కమిషన్‌లో పనిచేయగల మనుష్యులేరు; కేంద్రశాసనసభలో దానినిగురించి తెలిసికొనుచున్నారని కూడ చెప్పిరి. ఇంతవరకు వారా ప్రశ్న లడిగినట్లులేదు. ప్రజల ఆందోళనను, వారి అభిప్రాయమును లక్ష్యపెట్టు ఇచ్ఛ ప్రభుత్వమున కున్నట్లులేదు. లక్ష్యపెట్టునట్లు చేయుట, ఆంధ్రమహాసభ పైననే గాక, అన్ని ఆంధ్రసంస్థలపైననూ ఉన్నది. శ్రీ సోమశేఖరశర్మగారు చెప్పినట్లు "ఏ విధమైన సామాగ్రిలేని, నాటి ప్రాచీనాంధ్ర జీవన చారిత్రం, సంస్కృతి చారిత్రం పునర్నిర్మించుకోడానికి అవకాశమిచ్చే మహానిక్షేపం ఈ నాగార్జునకొండ శిల్పసంపద. ఈ శిల్పాలలో ఆ నాటి, ఆంధ్రభోగి, రోగి, ధనికుడు, దరిద్రుడు, ప్రభువు, పరిచారకుడు, కృషికుడు, వణికుడు, బ్రాహ్మణుడు, తపస్వి, ఎడ్లు, దున్నలు, నాగళ్లు, సమస్తమూ చిత్రితమైనది. ప్రాచీనాంధ్ర జీవన సర్వస్వం కాదూ ఈ శిల్పం?".

ట్రేడ్‌యూనియన్‌బిల్లు చర్చ వాయిదా?

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 13: ఇప్పుడు జరుగుతున్న కేంద్రశాసనసభ సమావేశంలో ట్రేడ్‌యూనియన్ బిల్లు ప్రస్తావన ప్రభుత్వం చర్చకు తీసుకురాదలచలేదని వార్త తెలుస్తున్నది. ఉభయశాసనసభలకు చెందిన సంయుక్తకమిటీకి కాకుండా, అసెంబ్లీ సెలెక్టుకమిటీకే ఈ బిల్లును పంపుతారని కూడా వినికిడి.

ఇన్సూరెన్సు బిల్లును రైల్‌కమిటీని, 'వేజెస్ పేమెంట్' బిల్లును సెలక్టుకమిటీకి పంపుతారు. ఈ సెలెక్టుకమిటీలు 1945 ఫిబ్రవరిలో సమావేశమవుతవి.

బ్యాంకింగ్ బిల్లును ఆర్థికసభ్యుడు ఈ సమావేశాలలోపుగానే ప్రవేశపెడతాడని తెలుస్తున్నది. 1945 నవంబరులో దీనిపై ప్రముఖుల అభిప్రాయాన్ని తెలుసుకుంటారు.

ఊకదంపు చర్చ

కేంద్రశాసనసభలో ఈరోజు చర్చ ఏమంత చురుకుగా సాగలేదు. విద్యాశాఖ కార్యదర్శి టైసన్ కేంద్రవిద్యాసలహా సంఘ సభ్యుల ఎన్నిక విషయమైచేసిన ప్రతిపాదనలనుగురించి ఉత్త ఊకదంపు చర్చ జరిగింది. పేటెంట్లకు డిజైన్లకు, కాఫీ విస్తరణకు సంబంధించిన మూడు బిల్లులను సభ ప్యానుచేసింది అసెంబ్లీకంటే స్టేట్‌కౌన్సిలు చర్చ బాగా జరిగింది.

గొప్పజర్మను యుద్ధనావ "టిర్పిట్జు" ముంపు

లండన్, నవంబరు 13: టిర్పిట్జు అను 45 వేల టన్నుల గొప్ప జర్మన్ యుద్ధనావ ముంచబడెనని అధికార ప్రకటన చెబుతున్నది. నిర్మల వాతావరణంలో నిన్న ఉదయం బ్రిటిష్ విమానాలు ట్రోమ్సో పోర్టులో యుండిన టిర్పిట్జు మీద దెబ్బతీసి ముంచగల్గెను. 12 వేల పౌండ్ల బాంబుల మూడు సూటిదెబ్బలు ఆ నావకు తగిలాయి. ఈ దాడిలో 32 లంకాస్టరు విమానాలు పాల్గొన్నాయి. ఉదయం 10-45 గంటలకు శత్రునావ నిప్పంటుకొని తరువాత ఒరిగి మునిగినది. నావ పైభాగం మాత్రం నీటిమీద కనపడుచుండెనని వైమానికులు దెలిపారు.

దూరప్రాచ్యానికి కొన్ని యుద్ధనావలు యిక పంపవీలగును

రాయిటరు నౌకావిలేఖరి యిలా వ్రాస్తున్నాడు:

టిర్పిట్జు నావను బ్రిటిషు విమానాలు ముంచుటవల్ల జర్మన్‌యుద్ధ నౌకాబలం చాలావరకు క్షీణించెనని అనవచ్చు. టిర్పిట్జునావ అనేక ఫిరంగులుకలదై బలమైన రక్షణకలిగి యుండెను. అందు 16 పెద్దరకం విమానధ్వంస శకలములు 16 చిన్నరకం శకలములు ఎనిమిది 15 అంగుళాల ఫిరంగులు, పండ్రెండు 5-9 అంగుళాల ఫిరంగులు యుండెను. ఈనావ బయటికి వచ్చేసమయమున బ్రిటిషు నావికులు జాగరూకతతో సిద్ధముగా నుండవలసివచ్చెను. దానివల్ల మనవారికు ఎప్పుడూ భయముండెను. ఇపుడదిమునిగిపోయి దానివల్ల భయం తీరిపోయిన కారణమున బ్రిటను కోస్తా సముద్రాలనుండి కొన్ని బ్రిటిషు యుద్ధనావలు యికమీదట దూరప్రాచ్యానికి పంపుటకు యిపుడు అవకాశం చేకూరెను. జర్మనుల పెద్దయుద్ధనావలలో గ్నైసెనా అను యుద్ధనావ మాత్రమే మిగిలియున్నది. ఇది 25 వేల టన్నులనావ తతిమ నావలు డిస్ట్రాయర్లు మాత్రమే అయియున్నవి బ్రిటిషు వైమానికులు ఈ ఘనకార్యం సాధించిన దుస్సంవాదిని చర్చిల్ ప్రధాని అడ్మిరాల్టి శాఖవారు ప్రస్తుతించిరి.

రాయిట

జవహర్‌లాల్ నెహ్రూ

(1-వ పేజీ తరువాయి)

1942 ఆగస్టు 9 వ తేదీన జరిగిన అరెస్టుతో సహా ప్రభుత్వం ఆయనను మొత్తం పన్నెండు సార్లు అరెస్టు చేసింది.

***

నెహ్రూలకి కాశ్మీర బ్రాహ్మణ కుటుంబం. ఔరంగజేబు పాదుషా మరణానంతరం 1716 ప్రాంతంలో ఫర్రుఖ్ సియార్ పాదుషా పరిపాలిస్తున్నరోజులలో వీరి కుటుంబం కాశ్మీరంనుంచి ఢిల్లీకి వలసవచ్చింది. ఈవిధంగా వలసవచ్చిన వీరి పూర్వీకుని పేరు రాజ్‌కౌల్. ఇతడు ఢిల్లీ ప్రాంతంలోనే చిన్న జాగీరును సంపాయించాడు. జవహర్‌లాల్ ముత్తాత లక్ష్మీనారాయణ నెహ్రూ ఢిల్లీ పాదుషాకు చెందిన "సర్కార్ కంపెనీ"కి వకీలుగా పనిచేశాడు. తాత గంగాధర నెహ్రూ 1857 లో భారతసైనిక విప్లవానికి పూర్వం ఢిల్లీలో కొత్వాల్‌గా పనిచేస్తుండేవాడు. ఆ విప్లవానంతరం నెహ్రూ కుటుంబం ఆగ్రా నగరానికి వెళ్లిపోయింది. జవహరుని తండ్రి మోతీలాల్ నెహ్రూ ఆగ్రాలోనే జన్మించాడు. (1861 మే 5-వ తేదీన).

సంయుక్త రాష్ట్రాల హైకోర్టు ఆగ్రా నుంచి అలహాబాదుకు వెళ్లినప్పుడు, మోతీలాల్ నెహ్రూ, ఆయన కుటుంబం అలహాబాదుకు వెళ్లిపోయారు. స్వరూపరాణికి, మోతీలాల్ నెహ్రూకు జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబరు 14-వ తేదీన జన్మించాడు

జవహర్‌లాల్ పుట్టిన 11 సంవత్సరాలకు గాని శ్రీమతి విజయలక్ష్మి, ఆతర్వాత శ్రీమతి కృష్ణ అనే యిద్దరు కుమార్తెలు కలగలేదు. ఒకడే కుమారుడవడంవల్లా, అతడు పుట్టిన తర్వాత చాలా ఏండ్లవరకు పిల్లలు కలగకపోవడంవల్లా మోతీలాల్ నెహ్రూ, ఆయనపత్ని స్వరూపరాణి జవహరుని అతిగారాబంగా, అతి అల్లారుముద్దుగా పెంచారు.

***

పాశ్చాత్యపద్ధతులపైనా, పాశ్చాత్య విద్యాపద్ధతిపైనా వున్న వ్యామోహం కొద్దీ మోతీలాల్ నెహ్రూ తన కుమారుణ్ణి స్వయంగా బ్రిటనుకు తీసుకువెళ్లి చిన్నతనంలోనే హారోపాఠశాలలోనూ, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ట్రినిటీ కళాశాలలోనూ చేర్చాడు. 1905 లో హారో కళాశాలలో (బ్రిటను) చేరేనాటికి జవహరునికి 15 వత్సరాల వయస్సు మాత్రమే! చిన్నతనంనుంచీ కూడా జవహరుడు రాజకీయాలంటే యెంతో ఆసక్తి కనబరచేవాడు.

1905 లో బ్రిటనులో శాసనసభ ఎన్నికలు జరిగి లిబరల్ పక్షమంత్రివర్గం ఏర్పడినప్పుడు కొత్తమంత్రివర్గాన్ని గురించి ప్రొఫెసర్ క్లాసులో జరిగిన ప్రశ్నలన్నిటికీ నెహ్రూ వడివడిగా సమాధానాలు చెప్పి తోటివిద్యార్థులనే గాక, ప్రొఫెసర్నుసైతం కూడ నోట్లగలిగాడు. బాల్య ప్రాయం నుంచీ వార్తాపత్రికలను బహుశ్రద్ధగా చదివి అర్థం చేసుకునేవాడు.

పైగా కమిటీ నివేదికపంపేవరకు చేరుకుండడానికి అంతకంటే వీల్లేదు.

ఆచరణీయమైన సలహాలు చకచకా ప్రభుత్వానికి అందడం అవసరం. అవసరమైన కమిటీలు ఇదివరకే ఏర్పాటైనవి. రాష్ట్రీయప్రభుత్వాలు కూడా పునర్నిర్మాణ సంఘాలను స్థాపించినవి. ప్రభుత్వ పద్ధతి సత్వర ఫలితాలను ఇస్తుంది కాబట్టి ఈ తీర్మానానికి అవకాశాలేదు.

పండిట్ కుంజ్రూగారు తమ ప్రతిపాదనను సమర్థించుచునంటూ తిరిగి ప్రసంగించారు. సభ మంగళవారం ఉదయానికి వాయిదాపడింది.

భారతదేశంలో తిలక్ మహాశయుడు, లాలాలజపతిరాయ్ ప్రారంభించిన స్వదేశీ ఉద్యమ విశేషాలను 1916 7 నాటికేగాని జవహర్‌లాల్ నెహ్రూ ఎప్పుడెప్పుడు స్వదేశానికి వెళ్లి ఉద్యమంలో పాల్గొందామా అని ఉత్సాహపడుతుండేవాడు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉండగానే జవహర్‌లాల్ నెహ్రూ బిపిన్ చంద్రపాల్, లాలాలజపత్‌రాయ్, గోపాలకృష్ణగోఖ్లే మొదలైన భారతనాయక ప్రముఖుల ఉపన్యాసాలను వినడం సంభవించింది.

చదువుకుంటున్న రోజులలో ఇష్టాగోష్ఠిలో చక్కగా మాట్లాడేవాడే గాని, జవహర్‌లాల్ నెహ్రూ బహిరంగంగా వేదికఎక్కి మాట్లాడడమంటే అమితంగా భీతియపడేవాడు. ఆరునెలల కొకసారైనా కళాశాల 'డిబేటింగ్ సొసైటీ' లో వేదికఎక్కి మాట్లాడకపోతే, కళాశాల అధికార్లు జరిమానావేసే ఆచారం వుండేది. జరిమానా చెల్లించనైనా చెల్లించేవాడు గాని, నెహ్రూ సమావేశంలో ప్రసంగించేవాడే కాడు! ఒకానొకప్పుడు మాట్లాడడమంటే ఇత భీతియపడిన జవహర్‌లాల్ నెహ్రూ కూడా [illegible] రణిగంగాప్రవాహ మాదిరి వెల్లిపోవు లక్షలాది ప్రేక్షకులు ఆయన ఆకర్షణకి ముగ్ధులై పోతారా!

***

ఇంగ్లండులో ఏడుసంవత్సరాల పాటు, వుండి బి. ఏ. ఆనర్స్ డిగ్రీని, బారిస్టర్ డిగ్రీని పుచ్చుకుని భారతదేశానికి 1912లో తిరిగివచ్చాడు. ఆ సంవత్సరమే బంకీపూర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధిగా హాజరైనాడు. ఎంతో కాలం బాస్టర్‌గా ప్రాక్టీసు చేయకముందే కాంగ్రెస్ కార్యకలాపాలు ఆయనను ఆకర్

కేశసౌందర్యము

ప్రాతఃగేయాలలో వర్ణింపబడిన రాజపుత్ర స్త్రీలకేమి, మైసూరు హోయిసలా రాజుల అంతఃపురవాసినులైన లతాంగులకేమి, కొచ్చిన్‌లోని త్రిపుణిశుర రాజభవనపు గోడలను శాశ్వతముగా అలంకరించిన మనోహారిణులేమి, ప్రాచీన భారతనారీమణులు కేశసౌందర్యములో ప్రఖ్యాతి కెక్కినవారు. వారికి కేశమర్మము తెలిసియుండెను.

అలాగే నేడున్నూ, అందమైన కేశపాశము సౌందర్యమునకు సహజాలంకారము.

టాంకో

కొకొనట్ హెయిర్ ఆయిల్

& షాంపూ

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.



బ్రిటానియా డైమండ్ కంపెనీ

రంగూన్ కమలములు తయారింపువారు. తిరుచినాపల్లి. ప్రస్తుత నిర్ణీత ధరలు

బోకువర్తకులకు 100 వజ్రములకు అ॥ 4 నుండి రూ 2-0-0 వరకు ఉదారంగా కమీషనాయివ్వగలము.

సైజు	ఇంపీరియల్ క్వాలిటి	సూపర్‌ఫైన్ క్వాలిటి	జూనియర్ క్వాలిటి	రంగూన్ ఎరుపు	సైజు	సైజు
3	రు.140	రు.130	123	80		
4.4½	125	115	108	65		
5.6	100	90	83	55	5–6	75
7.8	90	80	73	50	7–10	65
9.10	80	70	63	45	11–20	50
11.15	70	60	53	40		
16.25	65	55	48	38	పురుపు	
26.35	55	45	38	35		
36.50	50	40	33	30	క్యా॥ 4/8/-	

వాడు "ముఱికివలని అపాయము"

నుండి కాపాడబడుటకు నీవు

కృతజ్ఞత కలిగివుండవూ

ఏదైనను ఒక జంతువుతో ముద్దులాడకుండా వూరుకోదు. బాలునికి జంతువులంటే మిక్కిలి యిష్టము. తనయొక్క ప్రియమైన జంతువు దుమ్ములో పొర్లాడుచున్నను అతని ప్రేమ తగ్గదు. లైఫ్‌బాయ్ అలవాటు యుండుట నిజముగా దీవన యగుచున్నది. లేని యెడల అతడు యెటువంటి ముఱికితో నిండివుండే వాడో.

ముఱికి వలని అపాయమునుండి లైఫ్‌బాయ్ కాపాడక పోయిన యెడల తల్లుల విచారమునకు అంతు వుండేది కాదు. ముఱికిలో అపాయకరమైన క్రిమికీటకము లున్నవనియు, అవి బిడ్డలకు జబ్బు గలుగజేసి రోగమును వ్యాపింప జేయుననియు మనకందరకిని తెలియును. కాని బిడ్డలను అనుదినము లైఫ్‌బాయ్‌తో స్నానము జేయించిన వ్యాకులబడుటకు కారణము లేదు. లైఫ్‌బాయ్ ఒక విషక్రిమినాశన సబ్బు. ఇది ఆరోగ్యమును కాపాడగల మూలవస్తువును గలిగి యుండుటచే లోకప్రఖ్యాతి పొందినది. హిందూదేశములో యిటువంటి రక్షణశక్తియే యితర సబ్బునందునులేదు.

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

లైఫ్‌బాయ్

మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది

ఇది మంచి అలవాటు

L. 49-169 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

జాతికి స్త్రీలు వెన్నెముక

వారు ఉన్నతికి వచ్చిననాడే లోకకల్యాణం సిద్ధిస్తుంది

ఆంధ్రరాష్ట్ర మహిళాసభలో అధ్యక్షురాలి ప్రసంగం

ఈ నెల 11 వ తేది గుంటూరులో శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారి అధ్యక్షతను సమావేశమైన ఆంధ్రరాష్ట్ర మహిళా సభ 16 వ సమావేశంలో ఆస్థానురాలాడిన ఉపన్యాసములోని ముఖ్యభాగాలు ఈ దిగువ ప్రచురింపబడినవి.

మహాత్ముని ఉపవాసం

దేశ స్వాస్థ్యంకొరకు భారత సమస్త పరిష్కారంకొరకు ప్రజావ్రత భవ విరామం కొరకు హిందూ మహమ్మదీయ సామరస్యముకొరకు మహాత్ముడు చేసిన వివిధ ప్రయత్నాలు విఫలమయి పోయినాయి. దేశప్రజల కష్టము నివారించక పోతినే అను ఆవేదనతో తప్తత మవుతున్న మహాత్ముని హృదయం మాటిమాటికి ఆయన కడపటి ఆయుధ మయిన ప్రాయోపవేశ దీక్షవైపుకు పురికొలిపుతున్నవి. ఏ క్షణాన మన మేనాగణవార్త వినాలో చెప్పలేము. తన సామరస్య ప్రయత్నాలన్నీ విఫలమయినప్పుడు ఆ అహింసా యోగికి, ఆ పూజ్య సత్యాగ్రహికి అంతకంటే మార్గాంతరము లేక ఉపవాసమే శరణ్యమయినట్టయితే అది దేశీయుల దురదృష్టమే కాకుండా ముఖ్యముగా భారత మహిళల దురదృష్టమే అనుకోవలసి వస్తుంది.

స్త్రీలలో అవిద్య

స్త్రీల అజ్ఞానానికి మూలము అవిద్య. ఎన్నాళ్లు లెక్కపెట్టుకున్నా మన దేశములో చదువుకొన్న స్త్రీల సంఖ్య నూటికి యిద్దరనేదానికి మించటములేదు. అంటే మనలో తెలివి రెండుపాళ్లు, తెలివి తక్కువ తొంబదినిమిదిపాళ్లు అనదానికి యిది మంచి తార్కాణముగా కనిపించుతున్నది. యిటీవల మనరాష్ట్ర ప్రభుత్వమువారు ప్రకటించిన 1941-42, 42-43, తాలూకా లెక్కలనుబట్టి చూచినట్లయితే మన స్త్రీలలో విద్య అభివృద్ధి పొందటానికి బదులు దిగిపోతున్నట్లు కనిపించుతున్నది. 1941-42 లో 42.48 ప్రాథమిక బాలికా పాఠశాలలు 4 502 నుండి 4,492 కు విద్యార్థినులు 1208 42 నుండి 1184979 కి తగ్గిపోయినారు. ఒక్క సంవత్సరములో 28163 మంది విద్యార్థినులు తగ్గినారంటే యిది సామాన్యమయిన విషయముకాదు. స్త్రీవిద్యకు పెద్దగొడ్డలిపెట్టు అని చెప్పకలెను. ప్రాథమిక పాఠశాలలోని బాలికలు ఈ విధముగా తగ్గిపోగా కళాశాల విద్యార్థినులు 871 నుండి 976 కు హెచ్చినట్లుగా తెలుపబడినది. అనగా యీ పెచ్చుదల 102 మాత్రమే. ఆశ్చర్యమయిన ఈ పెచ్చుదల అతగణనీయమయినది కాదు. స్త్రీవిద్యాభివృద్ధికి ముఖ్యముగా పెరిగిందనదగినది ప్రాథమిక పాఠశాలలు. అట్టి సందర్భములో ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థినులకూడా మన రాష్ట్రములో క్రమముగా తగ్గుచున్నారంటే యిది కంటే విచారకరమైన విషయము మరియొకటిలేదు.

బాలికల విద్యాభివృద్ధియే కాకుండా స్త్రీలలో వయోజన విద్యాభివృద్ధి ముఖ్యముగా కావలసియున్నది. స్త్రీల చదువు కొన్నదయినప్పుడే పిల్లల చదువు విషయములో ఆసక్తిచూపుచున్నది. కనుక మన దేశములో స్త్రీలవిద్య శీఘ్రకాలములో అభివృద్ధిచెందవలెనంటే స్త్రీల వయోజన పాఠశాలలు విరివిగా స్థాపింపబడాలి. నూతన విద్యాప్రణాళికను తయారుచేసిన పార్జెంటుగారు తమ నివేదికలో భారతదేశములో పురుషులకంటె స్త్రీలకు విద్యనేర్పటము అవసరమని సూచించారు. వీరు 4 సూచనలు చేశారు. (1) బాలబాలికలకు నిర్బంధ విద్య. (2) స్త్రీ ఉపాధ్యాయినులనుయెక్కువగా నియమించుట. (3) నర్సరీపాఠశాలలో స్త్రీలకే యెక్కువ ప్రాముఖ్యము యిచ్చుట. (4) ఉన్నతి పాఠశాలలోని విద్యార్థినులకు గృహసంబంధమైన విద్యకూడా విధిగా నేర్పుట. ఈ సూచనలు 4 పుత్తడిమైనవే కాని కేవలము విద్యాబోధకల్లనే ప్రయోజనము లేదు. విద్యతోపాటు జీవనోపాధికి అనుకూలమైన వృత్తివిద్యకూడా పాఠశాలలో నేర్పబడాలి. స్వయంపోషణ సామర్థ్యమే యని విద్య స్త్రీకిగాని, పురుషునికుగాని పుష్కలముగా కావలసియున్నది. పల్లె

రీటా కుదుళ్లకు బలము నిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, వేను కొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన పరుస్తగ్యాలకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకటేలు వాడి గుణమును పొందియున్నారు మీరుకూడా వేటివంకియే రీటా వాడుడు. రీటా ప్రతిచోట దొరకును. వెల సీసా 15 అణాలు.

రీటా హెయిర్ టానిక్ తలవెంట్రుకలను పెంచును

కంట్రోల్సు ఉంటే... ఉత్పత్తిదార్లకు సరసమైన వెలలు వచ్చును, చిల్లర వ్యాపారస్థులకు న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు దొరుకును.

బట్టల(గుడ్డల) కంట్రోల్సు బిగువు చేయబడి

ధరలు ఇంకా తక్కువైన విధం

బట్టల ధరలు అసాధ్యమైనంత అధికంగా పెరిగియుండి, సాధారణమైన వారు అతికష్టముగుడ్డలైనా కొనుక్కొనజాలకుండిన రోజులలో, 1943 జూన్‌లో, బట్టల కంట్రోలు ఉత్తర్వు ప్రవేశపెట్టబడినది. వెంటనే రెండు సంగతులు జరిగినవి— ధరలు తగ్గిపోయినవి; బట్టల వ్యాపారస్థులు చేర్చి దాచి పెట్టుకున్న భారీస్టాకులు (270 కోట్ల గజాలబట్ట!) బయట పడినవి. ఈ ప్రయత్నాలకు, దూది బట్టల పరిశ్రమలోని వారంతా బాగాతోడ్పడిరి. స్టాండర్డు గుడ్డకోలది గజాలు తయారు చేయబడినది. అటు తర్వాత, అనేక యితర చర్యలు అమలు చేయబడినవి.

1. 1943 డిసెంబరులో, గరిష్ఠ అమ్మకము ధరలు ప్రవేశ పెట్టబడినవి. అటుతర్వాత ఈ ధరలు రెండుసార్లు తగ్గింపబడినవి. ఒక్కొక్కసారి నూటికి 9½ చొప్పున వెలలు తగ్గినవి.

2. కంట్రోలు ధరలకు అమ్మడానికి ప్రభుత్వంవారు ఆమోదించిన వ్యాపారస్థులకు పంచి పెట్టడానికి 13 బట్టల మిల్లులలో తయారైన యాపత్తు సరుకును ప్రభుత్వంవారు తీసుకున్నారు.

3. బట్టలు, నూలు మాత్రమేకాక వాటిని తయారు చేసే మిల్లుయంత్ర సామగ్రికి కూడా కంట్రోల్సు విస్తరింపబడినవి. ఇందువల్ల, సరుకు తయారయ్యే ఖర్చుతగ్గి, అందువల్ల మీరు వెచ్చింపవలసిన ఖరీదులు తగ్గును.



వ్యాపారస్థులు, బట్టలకు అధిక ధరలు చార్జి చెయ్యగోరె సందర్భాలలో, మీకు రక్షణగల ఈ ముఖ్యమైన మార్గాలను గుర్తుపెట్టుకొండి:—

1. అన్ని రకాల బట్టల సరుకు ఖరీదులున్ను, న్యూఢిల్లీలోని గవర్నమెంటు పబ్లిక్ సప్లయ్ మేనేజరువల్ల ప్రచురింపబడినవి. అతడినుండి బాలితాను బడయవచ్చును. "కాటన్ టెక్‌స్టైల్సు సీలింగ్ ప్రైజ్ షెడ్యూల్" కోసం వ్రాసి, దాన్ని తెప్పించుకోండి. వెల రూ. 3-10-0. తపాలా ఖర్చు మీకు లేదు.

2. వ్యాపారస్థుల మీద కంప్లెయింటు దాఖలు చెయ్యాలంటే, (కంట్రోలే ఉత్తర్వులను విశేషాధికారంగల) మీ జిల్లా మేజిస్ట్రేటుకు (కలెక్టరుకు) వ్రాయండి. లేదా, అన్ని రాష్ట్రాలలోను ప్రభుత్వ సివిల్ సరఫరాల శాఖలలోను అనేక సంస్థానములలోను నియమింపబడియున్న స్పెషల్ ఆఫీసర్స్ ఇన్‌చార్జి ఆఫ్ టెక్‌స్టయిల్సునుగాని, వ్రాయండి.

3. ఒక్కొక్కరకం బట్టమీదను దాని ఖరీదును, ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ముద్రించియున్నారు.

ఇటువంటి కేసులు ఉంటే రిపోర్టు చెయ్యడానికి సంకోచింపవద్దు

నేరం ఋజువైనవారికి శిక్షలు విధింపబడును.

యథార్థ విషయాలు తెలుసుకోండి మీ హక్కులను కోరండి

కన్జ్యూమర్ పబ్లిసిటీ & సివిల్ సప్లయిస్ శాఖవారిచే ప్రకటింపబడినది.

AAA 1209 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

ఉభయులూ కాస్త తగ్గి రావాలి

దక్షిణాఫ్రికా సమస్య - 'టైమ్సు' సలహా

లండన్, నవంబరు 13: దక్షిణాఫ్రికాలో భారతీయులయెడల చూపబడుతున్న రంగు విచక్షణనుగురించి నేటి సంపాదకీయంలో విమర్శిస్తూ 'టైమ్సు' పత్రిక "కాపువెల్తులో భారతదేశం తాలూకు పురుషుల పరిస్థితిని ఇంకా గుర్తించని వర్గాలవారు కొంతమంది వున్నారు" అని వ్రాసింది.

ఆ సంపాదకీయం ఇంకా ఇలా నడిచింది: "నేటాలు అర్డినెన్సులన్ల నష్టకష్టపడే భారతీయ సంఘంలో చాలా అల్ప స్వల్ప సంఖ్యామాత్రమే కాబోలు, భారతీయులు ఏరకపు విచక్షణకైతే నుహాతీరంగా రెపరెపలాడిపోతారో ఆరంగు విచక్షణకు సదరు ఆర్డినెన్సు దృష్టాంతీభూతంగా ప్రవర్తిస్తున్నది. ఆ ఆర్డినెన్సు పట్ల భారత రాజకీయ వర్గాలు చూపిన ప్రక్షోభదగ్రత దక్షిణాఫ్రికా దిగ్భ్రమపాలు చేసినటున్నది దిగ్భ్రమపడ్డ అది ఏమిచేసిందో మీకూ, ఢిల్లీ అసెంబ్లీ సభలో ఆ ముదిరమంతా మహోన్నతిగల మహాత్మాపైన భాషాప్రయోగానికి, భారతదేశంలో కొలకొదయున్న యూనియను జాతీయులపైన భారత ప్రభుత్వంవారు మొట్టమొదటి కంటుగా విధింపదలపెట్టియున్న ప్రతీకార చర్యలపన్నుతానుకూడ జనులకు బరులుగా తన ఆగ్రహోదగ్రత వెల్లడించింది. ఈ విధంగా ఈ తగాయిదా అంతా మళ్ళీ తన మామూలు దశకు వెళ్లిపోయి, యెక్కడనుచి అయితే జనరలు స్మట్సు మొట్టమొదట దీన్ని కిప్పించబూచినాడో తిరిగి అదే దశకు చేరి ఊగ్రపన్నది అనుకొన్న రాజీ రాయబారసన్నాహాలు ఉభయుల్లో ఏ పార్టీవారికీ సృష్టికరం కాక విఫలమైపోయినమూలాన, ఇప్పుడు ఈ సమస్య (కష్టమేమో కష్టమే) యూనియన్, భారత ప్రభుత్వాల మధ్యబాపకు సమస్యగా పరిణమించడం బహుశా బాగుంటుందని తోస్తున్నది.

ఇక, డొమినియన్లలో ఏమి జరగనున్నదంటే? అక్కడ ఏవేవో స్థానిక పరిస్థితుల మూలంగా ఈ వర్ణవైకల్యం విస్తారంగా వ్యాపిస్తున్నది ప్రజల ఆర్థిక క్రమాణాలు గూడ జాతుల విభిన్నతను బట్టి రకరకాలుగా వుంటున్నవి. ఆ డొమినియన్లలో కొన్ని వర్గాలవారు ఏమి చేస్తున్నారంటే-వారు భారతదేశం యొక్క అనుదిన వర్తమాన రాజకీయ ప్రాముఖ్యాన్ని గాని, బ్రహ్మాండమైన దాని ఆర్థిక సౌభాగ్యాన్ని గాని ఈవత్తయినా గుర్తించకుండా వున్నారు.

ఈ విషయంలో ఇప్పుడు ఉభయులను కాస్తకాస్త తగ్గిరమ్మని, తమ తమ వ్యవహార కౌశలం చూపించి, పరస్పర గౌరవబాటు సాధనకు వీలయిన ఉపాయాలను అన్వేషించి ప్రజ్ఞా ప్రావీణ్యాలు చూపవలసిన అవసరం బాగాకనిపిస్తున్నది.

ఆదిలో ఒక గృహ కల్లోలంగా బయలుదేరిన ఈ తగాయిదా ఈ ఉభయ దేశాల మధ్య ఆర్థిక వ్యవహారాల్లో వుంటూవస్తూవున్న గాఢమైన పరస్పర అనుబంధానికి ప్రతిఘాతంగా పరిణమించరాదు. అటువంటి గాఢానుబంధం సర్వసామాన్యమైన యుద్ధ ప్రయత్నాలకు ప్రాణప్రదంగా వుంటేది. అంతే కాదు, జపానును పరాభూతం చేయడం విషయంలో ఉభయులకు అది ప్రయోజనకారి."

యుద్ధరంగానికి చర్చిలు ప్రధాని రాక

ప్యారిస్, నవంబరు 18: చర్చిల్ ప్రధాని నేడు వోజ్జెస్ పర్వత యుద్ధరంగానికి అరుదెంచి ఫ్రెంచి సేనలను చూశారు. జనరల్ డీగాల్ యింకా అనేక ఫ్రెంచి సేనానులు వారివెంట వచ్చారు. పశ్చిమ రంగంలో అతి శీతలమైన ప్రదేశం యీ వోజ్జెస్ కనుమలప్రాంతం. ఇక్కడ 1 వ ఫ్రెంచిసేన ఆ మంచులో కొన్ని వారాలుగా పట్టుదలతో శత్రువుతో పోరాడుచున్నది. చర్చిలు ప్రధాని ప్యారిస్‌నుండి బయల్దేరి యీచోటికి వచ్చారు. మోటరు బయల్దేరిన 80 మోటారు బస్సులలో చాలా కష్టంతో 10 బస్సు మాత్రమే గమ్యస్థానం చేరాయి. తతిమ బస్సు మంచు అవరించిన రోడ్డు స్థలాలలో ఆగిపోయినవి.

రాయిటరు.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, నవంబరు 13

న్యూయార్కు ప్రత్తి: డిశెంబరు 21.79 21.79 జనవరి 21.77 / 21.77 మార్చి 21.91 / 21.91 మే 21.91 / 21.91 జూలై 21.76 / 21.76 అక్టోబరు 21.02 / 21.06 డిసెంబరు 20.98 / 20.98 జనవరి 20.91 / 20.91 మార్చి 20.85 / 20.90.

మిడ్లింగ్ హోజరు	22.27
డిశెంబరు (గరిష్ఠధర)	21.82
(కనిష్ఠధర)	21.78

డిసెంబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.78
నేటి ముగింపు వెం	21.79

'సంపూర్ణమగు ఏకీభావము'

చర్చిల్-డీగాల్ సంభాషణల సమాప్తి

జర్మనీ ఆక్రమణలో ఫ్రాన్సుకు భాగము

ప్యారిస్, నవంబరు 13: 'ఉభయులకు సంపూర్ణమగు ఏకీభావము కుదిరినది' అని బ్రిటన్‌తో సంభాషణలు పూర్తియైన పిదప ఫ్రెంచి ప్రభుత్వమువారు నేటి ఉదయం ప్రకటన గావించిరి.

ప్రకటనయందలి వివరములు

చర్చిలు, ఈడెన్ గార్ల శాక విషయమై నేడు జారీచేయబడిన ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు: యుద్ధ నిర్వహణకు సహకారము, శాంతి సన్నాహములకు సంబంధించిన అన్ని విషయములను బ్రిటిషు, ఫ్రెంచి మంత్రులు చర్చించిరి. ఫ్రాన్సుకు యిస్తామని వాగ్దానం చేయబడిన మిత్రమండలి వారందరు కలిసి కొనసాగించుచున్న పోరాటములో ఫ్రాన్సు యొక్క పాత్రకు పూర్తి విలువనో అంతవరకు పెల్లగా పరమగుచున్నది. ఇట్టి ఆలస్యాలకల్ల ఉత్పన్నమగుచున్నట్టియు, ప్రస్తుతావసరములకు సంబంధించినట్టియు సమస్యలు ఈ సంభాషణలలో చర్చింపబడెను. రాజకీయ సమస్యలు చర్చింపబడిన తరువాత ఉభయుల అభిప్రాయములకు గల సామీప్యత్వమునకు ఫ్రెంచి, బ్రిటిషు మంత్రులు సయానముగా సంతోషించిరి. ఉభయ దేశముల క్షేమలాభములు యెల్లేరూపముగా నున్నవో అట్లే ఈ సంభాషణలలో ప్రకటింపబడిన అభిప్రాయములు ఏకరూపముగా నున్నవి. మరియు జనరల్ డీగాలుగారును బ్రిటిషు మంత్రులును తమ ఉపన్యాసములలో వెలిబుచ్చిన పరస్పరాభిమానమును కలిసి యొకటియు అనుగుణముగా నున్నవి.

జర్మనీ ఆక్రమణలో ఫ్రాన్సుకు భాగము

లండన్, నవంబరు 18: జర్మనీ ఆక్రమణలోను పరిపాలనలోను మిత్రమండలి వారితోబాటు ఫ్రెంచివారుగూడ భాగస్థులుగా నుండురని నేటిరాత్రి ప్యారిస్ రేడియో బ్రాడ్‌కాస్టు చేసెను. "ఫ్రెంచి వారికిని బ్రిటిషువారికి మధ్య జరిగిన సమావేశ సమయమున జర్మనీయందలి ఒక ప్రాంతమును ఫ్రెంచివారు ఆక్రమించు సిద్ధమైనట్లు తాను సుముఖుడుగా నున్నట్లు చర్చిలుగారు ప్రకటించిరని వివరజ్ఞులకు ప్యారిస్ వర్గములవారు నేడు చెప్పిరి. జర్మనీని ఆక్రమించిన యితర గొప్ప రాజ్యములవారికి గల ప్రతిపత్తియే ఫ్రెంచివారికిగూడ యుండును. జర్మనీ పరిపాలనమును నిర్వహించు మిత్రమండలి సంస్థలో ఫ్రాన్సు ప్రతినిధి పాల్గొనునని ఆశించుచున్నాము" అని ప్యారిస్ రేడియో చెప్పెను.

ఈడెను బ్రిటను తిరిగివచ్చెను

లండన్, నవంబరు 18: బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెనుగారు ప్యారిస్‌నుండి బ్రిటను తిరిగివచ్చిరి.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 14

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) ప్రత్తరకం పెషినోపప్పు డిలీవరీ ఆఫీసు వెం 62-0-0 62-8-0 వేరు సెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్సు టాన్సుతో నహా 161-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 19-2-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0, 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పవర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 11 వ రకం 170-0-0

పత్తికార: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 45-0-0 పెట్లాంగారు తులం 64-2-0. నీమవెండి తులము 100 కి (రెడి) 117-8-0 తులం వెండి 1 కి 1-3-9.

పేర్పుటాకు. ప్రత్యేకం

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిపీలలు 1" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర పీలలు షిలింగు 1 కి 1-0-0 టు చేతిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతిపంపులు ఇండియను రకము 25-0-0: గొట్టనూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2 8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు ¼" 22-8-0 ⅜" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజ్డుషీట్లు 26 బి. డబ్ల్యు జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము పీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150-0-0 200-0-0 1 పౌను. యం. యస్. అర్ధ గడియములు మరలు 1 పౌ ⅜" 1-0-0. ½" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి ½" 2-8-0 యల్. బి. ¼" పైగా 2-8-0.

డాక్టర్ అంబేద్కర్‌కు పౌరసన్మానంలేదు

బొంబాయి, నవంబరు 13: డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌కు పౌరసన్మానం ఇవ్వాలని బొంబాయి కార్పొరేషన్‌లో ప్రవేశపెట్టబడిన తీర్మానం బహుళ సంఖ్యాకులచే నిరాకరించబడినది.

గాంధీజీతో కాళేశ్వరరావుగారి సంప్రతింపులు

వర్ధా, నవంబరు 13: మద్రాసు మాజీ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి ఐన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇక్కడికి వచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితి మీదా, ఆంధ్రదేశములో నిర్మాణ కార్యక్రమ నిర్వహణం మీదా వారు మహాత్మా గాంధితో సంప్రతిస్తున్నారు. కాళేశ్వరరావుగారు నవంబరు 16 వరకు ఇక్కడుంటారు. వారు డాక్టర్ సయ్యద్ మహమ్మద్‌ను కూడా కలుసుకొని మరి కొన్ని సమస్యలను గురించి సంప్రతించారు.

కొహ్‌లు! కొహ్‌లు!! కొహ్‌లు!!!

ఎక్స్‌పెల్లర్లకు బదులు



బోరియా, సాగులా, నువ్వులు మొదలైన ఏరకం నూనె విత్తులనుండి అయినను 12గంటలలో 8½ మడుగులు నూనె తీయును. ఎలెక్ట్రిక్ మోటార్‌నుండిగాని అయిల్ ఇంజను నుండిగాని 10 హెచ్. పి. తో పనిచేయును. కొయ్య గానుగుంతో తయారైన నూనెదగ్గు శాతంకంటె దీనితో తయారైననూనెలు ఎక్కువ మేలురకంగావుండును. మా కొహ్‌లు యంత్రములు ఇండియాలో అనేకవోట్ల పనిచేయుచున్నవి. పూర్తివివరములకు వ్రాయుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. (PUNJAB).

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్లీపన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7 సారంగపాణి కోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం P. O.

నగు ఆకాశయోధుడు. ఒక భారతపుత్రుడు, స్వగృహమును స్వదేశమును జపానువారి బారినుంచి రక్షించుచున్నాడు. అతనికి జేజేలు. అతని భారత విమానదళము పైలటుగా చేరనిచ్చిన మాన్యులగు అతని తలిదండ్రులకు జేజేలు. ఈ యుద్ధము ముగిసినపుడు భా. వి. పైలట్లకు చాలా పనులుండును. భవిష్యత్తున పెక్కు అవకాశములు భా. వి. ద. న సేవజేయ నేర్చి వీరికి చెందును. భా. వి. ద. మీకు నేడు రక్షణనిచ్చును, రేపు విజయమునిచ్చును.

అర్హతలు: సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, పూపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 64 అంగుళములు.

జీతము:—సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆయా సరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమునడపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు ఆఫీసరుగా పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F

మీచోటగల డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు, పోలీసు కమీషనరు, రిక్రూటింగు ఆఫీసరునుండి దరఖాస్తు ఫారము (I.A.F.Z. 2290) తెచ్చుకొని మీ సమీపమున గల ప్రొవిన్షియల్ సెలెక్షన్‌బోర్డు సెక్రటరీగారికి పంపుడు.

మద్రాసు: సెక్రటరీ, ప్రొవిన్షియల్ బోర్డు, సెనేట్‌హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్, రిక్రూటింగు టూరింగ్ పార్టీ
C/o డి. టి. ఆర్. ఓ. పుదుపేటపైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.
లేక
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్ రిక్రూటింగు టూరింగు పార్టీ
C/o టి. ఆర్. ఓ. కుమ్బాకోణం, తెంగుపూరు.